వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 154 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-



## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

- రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు

హైదరాబాద్,

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. -మిగతా 3 లో



## మూసీ బాధితులకు బీజేపీ అండ

బాధితులతో కలసి నిద్రపోతున్నా: కిషన్ రెడ్డి

హైదరాబాద్,

మూసీ బాధితుల పక్షాన పోరాటం చేసే బాధ్యతను భాజపా తీసుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం బాధిత ప్రాంతాల్లో వారితో కలిసి -మిగతా 3 లో

# ఉగ్రవాదులు భారత్ ను భయపెట్టలేరు



- బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత
- ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది
- ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి మా నినాదం
- భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ
- పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరిన ప్రధాని

న్యూఢిల్లీ,

ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు. శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ -మిగతా 3 లో



## మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో

-ఇక్కడ సొమ్మంత ఢిల్లీకి దోచిపెడుతున్న సీఎం రేవంత్

-తుమ్మితే ఊడిముక్కు సీఎం రేవంత్ పదవి

హైదరాబాద్,

హైదరాబాద్ : మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు -మిగతా 3 లో



## ప్రధానికి మతి పోయిందేమో..

-మేం ఏది మాట్లాడితే ఆయన అదే చెప్తున్నారు

- మహారాష్ట్ర సభలో మోడీపై రాహుల్ విసుర్లు

ముంబయి

ప్రధాని మోడీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ లాగానే ప్రధానికీ మతిపోయిందని అన్నారు. ఈ మధ్య మేం ఏది మాట్లాడితే మోడీ కూడా అదే మాట్లాడుతున్నారనీ, బహుశా ఆయనకు జ్ఞాపకశక్తి నశించి -మిగతా 3 లో



## ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే పరిమితమైంది

- పదకొండు నెలల్లో మెరుగైన పాలన
- కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు
- విద్యావిధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
- తెలంగాణ పీసీసీచీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్,

గత పదేళ్లపాలన కంటే పదకొండు నెలల్లో మెరుగైన పాలన అందించామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి వరంగల్ -మిగతా 3 లో



## విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?

- రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?
- ఏబీవీపీ నాయకులపై దాడి చేయడం దుర్మార్గం
- ట్రిపుల్ ఐటీ ఘటనలపై కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్,

ట్రిపుల్ ఐటీ ముట్టడికి వెళ్తున్న ఏబీవీపీ నాయకులు అరెస్ట్‌లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ స్పందిస్తూ.. ఏబీవీపీ నాయకులపై పోలీసుల, బాసర ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ -మిగతా 3 లో

## మహా ప్రచారంలో..

# తెలంగాణ పథకాలు



- శిండే.. అజిత్ పవార్ లు గుజరాత్ గులాంలుగా మారారు
- ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ లు కాలరాసారు
- తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం
- ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

చంద్రాపూర్,

శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత -మిగతా 3 లో

# శంషాబాద్‌లో విమానానికి బాంబు బెదిరింపు




హైదరాబాద్,
విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. తాజాగా బాంబు బెదిరింపులతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బ్యాంకాక్‌కు విమానం బయలుదేరింది. అయితే విమానం బయలుదేరిన కాసేపటికే ఓ కాల్ కాలవడంతో ఎమర్జెన్సీగా విమానాన్ని ల్యాండ్ చేశారు. విమానంలో బాంబు ఉందంటూ ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ అయ్యింది. విమానంలో ప్రయాణికులను దింపి భద్రతా సిబ్బంది తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎటువంటి బాంబు లేదని నిర్ధారించారు. ఇది ఫేక్ కాల్‌గా అధికారులు తేల్చారు.

## రోడ్డు పక్కన సూట్‌కేస్‌లో మహిళ మృతదేహం

### ఉత్తర్ ప్రదేశ్‌లో మహిళ దారుణ హత్య



హాపూర్,
ఉత్తర్ ప్రదేశ్‌లో ఓ మహిళ దారుణ హత్యకు గురైనట్లు తెలుస్తోంది. హాపూర్ జిల్లాలో ఢిల్లీ-లక్నో హైవేపై ఈ రోజు ఎర్రటి సూట్‌కేస్ కనిపించింది. అనుమానం రావడంతో సూట్‌కేస్ ఓపెన్ చేసి చూడగా అందులో మహిళ డెడ్‌బాడీ ఉంది. ముందుగా ఈ సూట్‌కేస్‌ని రోడ్డుపై ప్రయాణికులు గమనించినట్లు పోలీసులు తెలిపారు.మహిళ శరీరం మొత్తం రక్తపు మరకలు ఉన్నాయి. గాయాలతో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. వయసు 25 -30 మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ప్రాథమిక నివేదిక అందిన వెంటనే ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆధారాల కోసం అన్ని వివరాలను సేకరించారు. సూట్‌కేస్‌లో యువతి మృతదేహంతో పాటు మరికొన్ని వస్తువులు కూడా దొరికాయి. ఏఎస్పీ వినీత్ భట్నాగర్ మాట్లాడుతూ.. మహిళ గాయాలను బట్టి చూస్తే సుమారు ఒక రోజు ముందు మరణించి ఉండొచ్చని తెలుస్తోందని చెప్పారు. పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. మహిళ హత్యకు దారి తీసిన పరిస్థితులను నిర్ధారించడానికి దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు.

## 16 డ్రోన్లు స్వాధీనం

చండీఘడ్,
పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద సుమారు 16 డ్రోన్లను బోర్డర్ సెక్యూర్టీ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. గడిచిన వారం రోజుల నుంచి ఆ డ్రోన్లను సీజ్ చేశారు. దీనికి తోడు 16 కిలోల మత్తుపదార్థాలను కూడా



బీఎస్ఎఫ్ దళాలు పట్టుకున్నాయి. ఆ స్మగ్లింగ్ కేసులో ఇద్దర్ని అరెస్టు చేశారు. నవంబర్ 9 నుంచి 15వ తేదీ వరకు 16 డ్రోన్లను కూల్చివేసినట్లు అధికారులు చెప్పారు. గతంలో ఓ వారంలో అత్యధికంగా 10 డ్రోన్లను సీజ్ చేసేవాళ్లమని, కానీ ఇప్పుడు ఆ సంఖ్య పెరిగినట్లు బీఎస్ఎఫ్ అధికారి తెలిపారు. అమృత్‌సర్, తార్న్ తరన్, గురుదాస్‌పూర్ సెక్టార్లలో ఆ డ్రోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ఏడాది 216 డ్రోన్లను రికవరీ చేశారు. అయితే 2023లో మొత్తం 107 డ్రోన్లను స్వాధీనం చేసుకున్నారు. పాకిస్థాన్ భూభాగం నుంచి ఎగురుతున్న ఆ డ్రోన్లతో నార్కోటిక్ పదార్థాలు, ఆయుధాలు, నకిలీ కరెన్సీ సరఫరా చేస్తున్నారు.

## మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

### -ఐదుగురు విద్యార్థులను సస్పెండ్ చేసిన ప్రిన్సిపల్

నల్లగొండ,
నల్గొండ జిల్లా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. జూనియర్లను ర్యాగింగ్ చేసిన ఐదుగురు విద్యార్థులను కాలేజ్ ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. కాగా, మెడికల్ కాలేజీలో చదువుతోన్న అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ తమను ర్యాగింగ్ చేస్తున్నారని కొందరు విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. బాధిత విద్యార్థుల కంప్లైంట్ మేరకు ర్యాగింగ్ ఘటనపై ప్రిన్సిపాల్ విచారణ జరిపారు. అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ జూనియర్లపై ర్యాగింగ్?కు పాల్పడ్డట్లు తేలడంతో ఐదుగురిని ప్రిన్సిపల్ కాలేజీ నుండి సస్పెండ్ చేశారు. ర్యాగింగ్ కారణంగా ఐదుగురు విద్యార్థులపై సస్పెండ్ వేటు పడటంతో నల్లగొండ మెడికల్ కాలేజీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కోడ్ ఉల్లంఘనలపై నడ్డా, ఖర్గేలకు ఈసీ లేఖ

న్యూఢిల్లీ,
అసెంబ్లీ ఎన్నికలనేపథ్యంలో మహారాష్ట్ర, ఝూర?ండ్‌లలో ప్రచార వాతావరణం వేడెక్కింది. అధికార, విపక్ష పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారంటూ భాజపా, కాంగ్రెస్ నేతలు ఇటీవల ఒకరిపై ఒకరు ఎన్నికల సంఘానికిఫిర్యాదులు చేశారు. ఈ వ్యవహారంపై స్పందించిన ఈసీ.. ఇరు పార్టీల అధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గేలకు వేర్వేరుగా లేఖలు రాసింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ ఈసీకి ఇటీవల కమలదళం ఫిర్యాదు చేసింది. మరోవైపు.. కేంద్ర మంత్రి అమిత్ షా కూడా ఇదే తప్పిదానికి పాల్పడ్డారంటూ హస్తం పార్టీ సైతం ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ నేపథ్యంలోనే తమ నేతలపై




వచ్చిన ఫిర్యాదులపై ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట కల్లా అధికారిక వివరణ ఇవ్వాలని ఇరుపార్టీల అధ్యక్షులకు ఎన్నికల సంఘం ఆదేశించింది. సంబంధిత ఫిర్యాదులనూ రెండు పక్షాలకు చేరవేసింది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల సందర్భంగా స్టార్ క్యాంపెయినర్లకు చేసిన సూచనలను ప్రస్తావించింది. జాతీయ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు ఇతరులకు ఆదర్శంగా మెలగాలని, సమాజంలో సున్నితమైన కూర్పును పాడుచేయొద్దని లోక్‌సభ ఎన్నికల సమయంలో ఈసీ సూచించింది. తమ మాటలు, ప్రస్తావనల్లో సంయమనం ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రధానంగా అగ్రనేతలపైనే ఉందని పేర్కొంది. ఇదే విషయాన్ని ఎన్నికల సంఘం తాజాగా మరోసారి గుర్తుచేసింది. ఇదిలా ఉండగా.. ఝూర?ండ్‌లో ఇప్పటికే ఒకదశ ఎన్నికలు ముగిశాయి. ఈ నెల 20న ఝూర?ండ్ రెండోదశతోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు.

# బ్రెజిల్ పర్యటనకు ప్రధాని నరేంద్రమోడీ

### జీ -20 సమ్మిట్ లో పాల్గొనేందుకు పర్యటన

న్యూఢిల్లీ,
ప్రధాని నరేంద్రమోడీ బ్రెజిల్‌లో జరిగే జీ-20 సమ్మిట్ కోసం బయలుదేరారు. బ్రెజిల్ సహా గయానా, నైజీరియా దేశాల్లో పర్యటించనున్నారు. గతేడాది జీ-20 సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. 17 ఏళ్ల తర్వాత భారత ప్రధాని నైజీరియాలోలో పర్యటించబోతున్నారు. 5 దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని గయానకు వెళ్లడం ఇదే మొదటిసారి. ప్రధాని తన 5 రోజుల పర్యటనలో మొదటి రెండు రోజులు(నవంబర్ 16-17) నైజీరియాలో గడపనున్నారు. "నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు, పశ్చిమ ఆఫ్రికా ప్రాంతంలో మా సన్నిహిత భాగస్వామి అయిన నైజీరియాకు ఇది నా మొదటి పర్యటన. మా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని



పెంపొందించడానికి నా పర్యటన ఒక అవకాశంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యం, భాగస్వామ్య విశ్వాసం గురించి నేను భారతీయ సమాజాన్ని, నైజీరియాలోని స్నేహితులను కలవడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను." అంటూ ప్రధాని ట్వీట్ చేశారు. నవంబర్ 18-19 తేదీల్లో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా దా సిల్వా ఆతిథ్యం ఇవ్వనున్న G 20 సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని తదుపరి బ్రెజిల్‌లోని రియో ??డి జెనీరోకు వెళతారు. ఆ తర్వాత ప్రధాని గయనాలో పర్యటించనున్నారు. 1968 తర్వాత ఒక భారత ప్రధాని ఈ దేశానికి వెళ్లడం ఇదే తొలిసారి. అక్కడ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు గయానా పార్లమెంట్‌లో ప్రసంగిస్తారు. తన పర్యటనలో మోడీ 2వ ఇండియా-కారికోమ్ సమ్మిట్‌లో కరేబియన్ దేశాల నాయకులతో చర్చించనున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు

### కాల్పుల్లో మరణించిన నక్సలైట్లు..?
### ఇంకా ధృవీకరించని పోలీసు వర్గాలు

ఛత్తీస్‌గఢ్,
ఛత్తీస్‌గఢ్ కంకేర్, నారాయణపూర్ జిల్లాల సరిహద్దులోని మాడ్ ప్రాంతంలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌ను ఛత్తీస్‌గఢ్ పోలీసులు ధృవీకరించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో చాలా మంది నక్సలైట్లు మరణించినట్లు తెలుస్తుంది. కానీ ఈ విషయాన్ని పోలీసులు అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ఎదురు కాల్పుల్లో పలువురు నక్సలైట్‌లు మరణించారని, ఘటనా స్థలం నుంచి పోలీసులు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని సమాచారం. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ ఇంకా



కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. కాగా ఛత్తీస్‌గఢ్‌లో అతిపెద్ద నక్సల్స్ ఆపరేషన్ అక్టోబర్ 4న అబుజ్మడ్ అడవుల్లో జరిగింది. నక్సలైట్లపై నిర్వహించిన ఆ యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో 31 మంది నక్సలైట్లు మరణించారు. ఎన్‌కౌంటర్ జరిగిన పది రోజుల తర్వాత అక్టోబర్ 14న మావోయిస్టులు విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో ఎన్‌కౌంటర్‌లో మరణించిన నక్సల్స్ 31 మంది కాదని, మొత్తం 35 మంది అని పేర్కొన్నారు. అక్టోబర్ 18న బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ.. ఆ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 38 మంది నక్సలైట్లు మరణించారని తెలిపారు.

# జీశాట్ ఉపగ్రహాన్ని నింగిలోకి మోసుకెళ్లనున్న ఫాల్కన్-

### -స్పేస్‌ఎక్స్‌తో తొలిసారిగా ఇస్రో జట్టు..!

న్యూఢిల్లీ: భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) త్వరలో శాటిలైట్‌ని నింగిలోకి పంపనున్నది. ఇటీవల వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఇస్రో తొలిసారిగా.. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన ఎలన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ సహాయం తీసుకోనున్నది. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ సహాయంతో భారీ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టాలని యోచిస్తున్నది. ఇటీవల ఇస్రో పలు దేశాలకు చెందిన రాకెట్లను నిర్ణీత కక్షలో ప్రవేశపెడుతూ.. భారీగానే ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నది. తాజాగా భారత్‌కు చెందిన



శాటిలైట్‌ని అంతరిక్షంలోకి స్పేస్‌ఎక్స్ కంపెనీని సహాయం కోరుతున్నది. ఇస్రో భారీ ఉపగ్రహాలను మార్క్-3 ద్వారా నింగిలోకి తీసుకెళ్తుంది. మార్క్-3 రాకెట్ 4వేల కిలోల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే భూస్థిర కక్ష్యలో ప్రవేశపెట్టే సామర్థ్యం ఉంది. అయితే, ఇస్రో కమ్యూనికేషన్ శాటిలైట్ అయిన జీశాట్ ఎన్2ని నింగిలోకి తీసుకెళ్లాల్సి ఉంది. ఈ రాకెట్ బరువు 4700 కిలోల బరువు ఉంటుంది. ఈ క్రమంలో స్పేస్‌ఎక్స్ సహాయం కోరుతున్నది. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ జీశాట్-ఎన్2 ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. స్పేస్‌ఎక్స్ రాకెట్‌ని ఉపయోగించుకొని ఇస్రో చేపడుతున్న తొలి వాణిజ్యపరమైన ఉపగ్రహ ప్రయోగం ఇదేకావడం విశేషం. జీశాట్-ఎన్2 శాటిలైట్ విమానాల్లో ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఉపయోగపడుతుంది. అలాగే, భారత్‌లోని మారుమూల ప్రాంతాలకు సైతం ఇంటర్నెట్‌ని విస్తరించనున్నది.

# ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం

### విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

హైదరాబాద్,
ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయన్ను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయనకు ఇటీవల పోలీసులు నోటీసులు అందజేశారు. ఇప్పటికే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించారు. ఇప్పటికే అరెస్ట్ అయిన నలుగురి చరవాణులను పోలీసులు విశ్లేషించారు. నిందితుల చరవాణుల్లో కాల్ డేటా ఆధారంగా రాజకీయ నేతలకు నోటీసులు ఇస్తున్నారు. జైపాల్ యాదవ్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేయనున్నారు.

# నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

(మొదటి తరువాయి)

మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని ౹ఈూజ సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

# ఉగ్రవాదులు భారత్‌ను భయపెట్టలేరు

(మొదటి తరువాయి)

విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు. అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ



నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

# మహా ప్రచారంలో తెలంగాణ పథకాలు

(మొదటి తరువాయి)

బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు%ా% హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు. ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హెూరాహెూరీ




పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు.

# కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డేనా?

## డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది
## మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు

**వరంగల్,**

కిషన్ రెడ్డి తెలంగాన బిడ్డేనా? ...డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది అంటూ మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి నువ్వు తెలంగాణ బిడ్డవేనా.. ఒకసారి డీఎన్ఏ పరీక్ష చేసుకో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి పిలుపునిచ్చిన ఒక రోజు మూసీ నిద్ర కార్యక్రమంపైన మంత్రి పొన్నం ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డైరెక్షన్ మేరకే కిషన్ రెడ్డి



మూసీ నిద్ర చేస్తున్నారని.. మూసీ నిద్ర కాదు ముందు మీ మొద్దు నిద్ర వీడండని ఎద్దేవా చేశారు. మూసీ కాలువ వాసన చూసిన తర్వాతైనా దైవ సాక్షిగా వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకొచ్చే శక్తి నీకు లేదని కిషన్ రెడ్డిని విమర్శించారు. కలెక్టర్?ను కొట్టిన వారిని సమర్థించిన నువ్వు కేంద్ర మంత్రిగా అర్హుడివా అంటూ నిలదీశారు. ఒక ఐఏఎస్ అధికారిపై దాడి జరిగితే కేంద్రమంత్రిగా ఖండించక పోగా సమర్థించడం బాధాకరమని అన్నారు. అధికారులను కొట్టినోన్ని.. కొట్టిచ్చినొన్ని వదిలే ప్రసక్తే లేదని స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు పొన్నం. హైడ్రా, మూసీ, అధికారులపై దాడి ఘటనపై అసలు బీజేపీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీగా నువ్వేం చేశావ్.. నేనేం చేశానో దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.

# మూసీ బాధితులకు బీజేపీ అండ

(మొదటి తరువాయి)

నిద్రపోతున్నామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతమైన అంబర్‌పేట తులసీనగర్‌లో బాధిత కుటుంబాలతో కలిసి రాత్రి బస చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, ఎప్పుడు బుల్డోజర్‌తో ఇల్లు కూలగొడతారో అనే భయంతో ప్రజలున్నారని చెప్పారు. ప్రజలకు భరోసా కల్పించేందుకే భాజపా అనేక బస్తీల్లో రాత్రి బస చేస్తుందన్నారు. మూసీ బాధితుల బాధ్యత తమ పార్టీ తీసుకుంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు.

# ప్రధానికి మతి పోయిందేమో..

(మొదటి తరువాయి)

ఉంటుందని రాహుల్ తెలిపారు. "ఇటీవల మోడీ స్పీచ్ విన్నట్టు నా చెల్లి నాతో చెప్పింది. ఈ మధ్యన మేమేం మాట్లాడినా ఆయనా అదే చెప్తున్నారని తెలిపింది. బహుశా ఆయనకు మెమొరీ లాస్ అయిందేమో. జో బైడెన్ సైతం జెలెన్ స్కీ వస్తే రష్యా ప్రెసిడెంట్ పుతిన్ వచ్చినట్టు చెప్పారు. ఆయనలాగే మన ప్రధానికి కూడా మతి పోయిందేమో" అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రలో ఎన్నికల ప్రచార సభలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో

(మొదటి తరువాయి)

బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు. ఓఆర్‌ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరీ ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట భూముల్లో అవినీతి చేశానని అన్నావ్. విచారణ జరుపు. తప్పు చేస్తే శిక్ష వేయ్ అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

# విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?

(మొదటి తరువాయి)

సిబ్బంది దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి న్యాయం చేయమంటే విచక్షణారహితంగా దాడి చేయిస్తారా? అని, బాసర ట్రిపుల్ లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది? విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా.. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు? అని, విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు బండి సంజయ్. ట్రిపుల్ ఐటీ విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యకు కారణాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న స్వాతిప్రియ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని బండి సంజయ్ అన్నారు. అరెస్ట్ చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని, ఇంకా జాప్యం చేయకుండా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు బండి సంజయ్.

# ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే పరిమితమైంది



(మొదటి తరువాయి)

జిల్లా ముఖ్య పాత్ర పోశించిందని అభిప్రాయపడ్డారు. పోరాటాలకు, చైతన్యానికి వరంగల్ మారు పేరు అని కొనియాడారు. ఈనెల 19న వరంగల్ లో నిర్వహించబోయే మహిళా సదస్సులో లక్షమంది మహిళలు పాల్గొంటారని అన్నారు. ఈ సదస్సులో 11 నెలల ప్రజాపాలనను సీఎం వివరిస్తారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అనుకున్నారని కానీ కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో భూముల దోపిడీ అంతా ఇంతా కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా విధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్లను తీసుకువచ్చామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా వైద్య రంగంలో మార్పులు తీసుకువస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని కానీ బీఆర్ఎస్ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీనే ఉండదని స్పష్టం చేశారు. బీజేపీ కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తూ ఉనికి కోసం ప్రయత్నిస్తోందని చెప్పారు. తొమ్మిది నెలల్లోనే 48వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. పదేళలో బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాల కంటే తమ ప్రభుత్వం తొమ్మిది నెలలో ఇచ్చిన ఉద్యోగాలే ఎక్కువ అని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ యాభైవేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. ఆ లెక్కన తాము ఒకే ఏడాది అన్ని ఉద్యోగాలు ఇవ్వగలిగామని చెప్పారు.

## సంపాదకీయం

# ఢిల్లీ కాలుష్యంపై కొండంత నిర్లక్ష్యం

ఏటేటా ఢిల్లీ వాయుకాలుష్యంపై ఆందోళనలు, చర్చలు తప్ప పరిష్కారాలు మాత్రం చేయడం లేదు. ఎవరు దీనికికారణం. ఎవరు దీనిని నిరోధించాలన్న చర్చచేయడం లేదు. దేశరాజధాని పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా కేంద్రం కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. శాశ్వత చర్యలకు దిగడం లేదు. పదేళ్లుగా బిజెపి అధికారంలో ఉన్నా పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పెరుగుతున్న జనాభా,పట్టణీకరణ, ఉపాధి కోసం ఢిల్లీపై పడడం వంటి అనేక అంశాలు కూడా కారణం అవుతున్నాయి. ఢిల్లీలో వాయు కాలుష్యానికి మూలాలు బయట ఉన్నాయని నగర ప్రభుత్వం చెబుతోంది. ఆ బయటి మూలాలు ఏంటంటే పంట వ్యర్థాలను తగులబెట్టడం అన్నది తేల్చారు. ఏటా చలికాలం రాగానే ఢిల్లీ ప్రజలువాయుకాలుష్యం ప్రకటనలతో కలత చెందుతుంటారు. నగరంలో వాయు కాలుష్యం అత్యధిక స్థాయికి చేరే సమయమిదేనని తేలింది. ఈ భయంకర పరిస్థితులుకు కారణం ఏమిటి,కారకులు కారకులు ఎవరు అన్నది సకాలంలో గుర్తించి సమస్యను పరిష్కరించుకోవచ్చు. కానీ దీనిని నివారించే బదులు రాజకీయ నాయకులు పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్లనే కాలుష్యం వస్తుందన్న భావనలను ప్రచారం చేస్తున్నారు. ప్రతియేటా ఢిల్లీ కాలుష్యం గురించి చర్చించడం..దీపావళి ముందు పటాసులను కాల్చకుండా అడ్డు కోవడం.. పంట వ్యర్థాలను తగుటబెట్టవద్దని కొన్ని సూచనలు చేయడంతో సరిపెట్టడంతో ఢిల్లీ కాలుష్యాన్ని అరికట్టలేక పోతున్నాం. మనచేతుల్లో ఉన్న పనిని కూడా చేయలేక పోతున్నాం. కారణం కేవలం చేతకానితనం తప్ప మరోటి కాదు. గత కొద్ది సంవత్సరాలుగా ఈ వాయు కాలుష్య సమస్యను రూపుమాపే కార్యాచరణ సాగడం లేదు. దేశరాజధాని న్యూఢిల్లీ పరిస్థితే ఇలా ఉంటే ఇక మిగతా పట్టణాల సంగతి వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యగా చూడాలి. వాయు కాలుష్యానికి వాస్తవ కారణాలు ఏమిటో గుర్తించి వాటిని నివారించేందుకు చేపట్టవలసిన చర్యలను ఆచరించడం లేదు. గత నాలుగైదేళ్లుగా అక్టోబర్,నవంబర్ మాసాల వార్తలను పరిశీలిస్తే ఇది అర్థం కాగలదు. వివిధ విభాగాల అధికారులు తప్పు తమది కాదని, ఇతరులదని తప్పించుకో జూస్తున్నారు. ఇలా చేస్తే తమపైకి నిదం రాకుండా చూసుకుంటున్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలయాపన అన్నది ఏటా జరిగే తంతుగా మారింది. ఢిల్లీలో కాలుష్య నివారణకు సరైన పరిష్కారాలను అన్వేషించాలని రెండేళ్లక్రితమే ఆనాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. ఢిల్లీ, ఇతర ఉత్తర భారత రాష్ట్రాల్లో రైతులు పంటల వ్యర్థాలను పొలాల్లోనే తగులబెట్టడం వల్ల వాయు కాలుష్యం పెరిగిపోతోందని, దీన్ని నివారించాలంటే పంట వ్యర్థాల కాల్చివేతపై పూర్తి నిషేధం విధించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఢిల్లీలో కాలుష్య నివారణకు పంటల వ్యర్థాల కాల్చివేతపై నిషేదం అత్యంత ప్రధానమైందని పలువురు పర్యావరణవేత్తలు కూడా పునరుద్ఘాటించారు. ఒక్క పంట వ్యర్థాలను కాల్చకుండా చూడడ మొక్కటే సమస్యకు పరిష్కారం కాదు. కాలుష్య నివారణకు వాస్తవ పరిష్కారాలను అన్వేషించాల్సి ఉంది. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వాలు శాస్త్రీయంగా,చిత్తశుద్ధితో ఆలోచిం చడం లేదు. 'ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది' గతంలోనూ అప్పటి సిజెఐ జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. నిజానికి కాలుష్యానికి కారకంగా ఉన్న సంస్థలూ వ్యవస్థలూ ఏవో మనకు స్పష్టంగా తెలుసు. ఏ రంగం ఎంతమేరకు ఈ వాయు కాలుష్యానికి కారణమవుతున్నదో కచ్చితమైన లెక్కలు ఉన్నాయి. అయితే ఈ రంగాలూ వాటి లెక్కలూ ఒక అధ్యయనానికీ, మరో అధ్యయనానికీ మారిపోతుంటాయి. ఏటేటా ఇదే తీరుగా ఉంది. నిజానికి ఒక్క పంటల కాల్చివేత వల్లనే ఇంతగా కాలుష్యం వస్తుందని అనుకుంటే పొరపాటు. వాహన కాలుష్యం, ఫ్యాక్టరీలు, డీజిల్ జెనరేటర్లు, విద్యుత్కేంద్రాలు, గృహాలలో వంట కార్యకలాపాలు, రోడ్లపై దుమ్మూ ధూళీ, భవన నిర్మాణం జరుగుతున్న ప్రదేశాలు మొదలైనవి కూడా వాయు కాలుష్యానికి కారణం అవుతున్నాయి. వీటిపై ఎవరు కూడా గట్టిగా మాట్లాడడం లేదు. దుమ్మూ ధూళి కాలుష్య కారకం కాదుకానీ విషపూరిత మైనది. ఎందుకంటే కంబస్టన్ ఉద్గారాలతో అది మిళితమవుతుంది. ఏటా ఉద్గారాలను నివారించేందుకు చేపట్టిన చర్యలేమిటిని ప్రశ్నించుకుంటే సున్నా.. వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పుడు కాలుష్యం స్థాయి పెరుగుతుంది. గాలి విషపూరితమవుతుంది. అలాగే నగరం నుంచి తరలించిన పరిశ్రమల సంఖ్య తక్కువేమీ కాదు. అయితే అవి ఇప్పటికీ బొగ్గు తదితర ఇంధనాలతో నడుస్తున్నందున వాటి కాలుష్యం కూడా బాగానే వస్తోంది. ఢిల్లీ శివారు ప్రాంతాలలో ఉన్న ఇలాంటి పరిశ్రమలు నగరంలో వాయు కాలుష్యానికి మరింతగా కారణమవుతున్నాయి. ఎండుగడ్డిని బొగ్గుకు బదులుగా ఇంధనంగా వినియోగించుకునే సుదూర ప్రదేశాల లోని పరిశ్రమలకు రవాణా చేసే వసతులు కూడా రైతులకు లేవు. ఎండుగడ్డిని విలువైనదిగా రైతులు పరిగణిచేందుకు చేయవలసింది చాలా ఉన్నది. అందుకు ఏడాది పొడుగునా నిర్ణయాత్మక చర్యలు ఎన్నో చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కాలుష్యంపై అనవసర, అర్థరహిత చర్చలు పక్కన పెట్టి సమస్య పరిష్కారానికి చేపట్టవలసిన పటిష్ఠ చర్యలపై సంబంధిత అధికారులూ ప్రభుత్వ విభాగాలూ ప్రైవేట్ పరిశ్రమల వారూ దృష్టిని కేంద్రీకరిస్తే తప్ప ఇది తప్పించుకోలేని సమస్య. ఏటా ఇలాంటి వాదనలు రావడం, తరవాత మర్చి పోవడమూ జరుగుతుంది. దీనికి శాశ్వత, ఖచ్చితమైన పరిష్కారం దక్కాలంటే కఠిన నిర్ణయాలు అవసరం

# ఉన్నత న్యాయ వ్యవస్థ - హిందూత్వ



భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) డి.వై.చంద్రచూడ్ పదవీ విరమణ సందర్భంగా అనేక విమర్శనాత్మక అంచనాలు, వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. ఇటీవలి కాలంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తులుగా పని చేసిన వారిలో అత్యంత ప్రభావశీలమైన వారిలో జస్టిస్ చంద్రచూడ్ ఒకరుగా పరిగణించబడ్డారు గనక ఇది సహజమే. పైగా గత రెండు దశాబ్దాలలో మరే సిజెఐ చేయని విధంగా ఆయన రెండు సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వహించారు. రాజ్యాంగాన్ని, పౌరుల హక్కులను కాపాడే బాధ్యత గల న్యాయ వ్యవస్థ అధిపతిగా ఆయన నిర్వహించిన పాత్రను సరిగ్గా అంచనా వేయాలంటే తను చేసిన మొత్తం కృషిని పరిశీలించవలసి వుంటుంది. ఈ పనిచేసే సందర్భంలో సిజెఐ చంద్రచూడ్ ఏ నేపథ్యంలో తన న్యాయ పాలనా బాధ్యతలు నిర్వహించారో కూడా గమనంలో పెట్టుకోవడం అవసరం.

రెండవ దఫా అధికారం లోకి వచ్చిన మోడీ ప్రభుత్వం తన హిందూత్వ ఎజెండాను ముందుకు నెట్టేందుకై దూకుడుగా ప్రయత్నిస్తున్న కాలం. రాజ్యాంగాన్ని పౌరుల ప్రాథమిక హక్కులను వమ్ము చేసే ఎజెండా అది. ఈ సందర్భంలోనే జస్టిస్ చంద్రచూడ్ రాజ్యాంగ సమస్యలపైన, మెజార్టీ మతతత్వ దాడిపైన ఇచ్చిన తీర్పులను చూడవలసి వుంటుంది.

### రెండు తీర్పులు


ఈ కోణంలో రెండు తీర్పులు ఒకటి ఆయన న్యాయమూర్తిగా వుండగా ఇచ్చింది, మరోటి సిజెఐగా ఇచ్చింది కీలక పరీక్షకు వస్తాయి. అయోధ్య వివాదంపై తీర్పునిచ్చిన అయిదుగురు సభ్యుల ధర్మాసనంలో జస్టిస్ చంద్రచూడ్ ఒక సభ్యుడు. ఆయన రచించిన తీర్పు బాబ్రీ మసీదు వుండిన వివాద స్థలం మొత్తాన్ని రామమందిర నిర్మాణానికై హిందువులకు అప్పగించింది. సాక్ష్యాలు, క్షేత్ర స్థాయి వాస్తవాల కన్నా ఎక్కువగా మతభావనలు, విశ్వాసాలపై ఆధారపడి ఆ తీర్పు రూపొందింది. బాబ్రీ మసీదు విధ్వంసం రాజ్యాంగ విరుద్ధమైన దిగ్భ్రాంతికర చర్య అని ఒప్పుకుంటూనే ఆ తీర్పు అలా రూపొందింది. ఆర్ఎస్ఎస్ బిజెపి-విశ్వహిందూ పరిషత్‌ల వాదనను చట్టబద్ధం చేస్తూ ఆ విధంగా బిజెపి మూల ఎజెండాలో ఒకదాన్ని నెరవేర్చిన న్యాయవ్యవస్థ తీర్పు అది. తర్వాతి కాలంలో సిజెఐ చంద్రచూడ్ వారణాసిలోని గ్యాన్‌వాపి మసీదు కేసును కూడా తిరగదోడడానికి అనుమతించడాన్నిబట్టి ఈ తీర్పు ఏదో ఒకసారి వ్యవహారం కాదని తేలిపోయింది. 1991 ప్రార్థనా స్థలాల పరిరక్షణ చట్టం అలాంటి కేసులు పున:ప్రారంభించడాన్ని నిషేధిస్తున్నప్పటికీ హిందువులు గ్యాన్‌వాపి మసీదు స్వభావాన్ని మార్చాలని కోరడం లేదనీ కేవలం దాని మత మూలాలను తెలుసుకోవాలని మాత్రమే కోరు తున్నారని ఒక సందేహాస్పద వాదనతో సిజెఐ చంద్రచూడ్ ఈ కేసులను అనుమతినిచ్చారు. దానివల్ల హిందూత్వ శక్తులు వారణాసి, మధుర వివాదాలను మళ్లీ రగిలించేందుకు లైసెన్సు లభించినట్టయింది. సిజెఐ చంద్రచూడ్ ఇచ్చిన మరో ప్రధానమైన తీర్పు జమ్ము కాశ్మీర్ 370 అధికరణాన్ని రద్దు చేయడం, ఆ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయడం సంబంధించి. జమ్ము కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు ఇంకేమాత్రం ఉనికిలో లేదు గనక కార్యనిర్వాహక వర్గం 370 అధికరణాన్ని ఏకపక్షంగా సవరించే అధికారం కలిగివుంటుందని ఆ తీర్పు ఆమోదం తెల్పింది. రాజ్యాంగం మూడవ అధికరణంలోని ప్రక్రియను ఉల్లంఘించి జమ్ము కాశ్మీర్ రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా తగ్గించివేయడంపై తీర్పు నిస్తూ భవిష్యత్తులో ఒకనాటికి మళ్లీ రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరిస్తామనే హామీని ఆమోది స్తున్నట్టు చెప్పింది. 370వ అధికరణాన్ని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ చర్యను ఏదో విధంగా ఆమోదించాలని మాత్రమే ఆ తీర్పు ఉద్దేశమని తప్ప మరో విధంగా అర్థం చేసుకోవడం కుదరదు. ఆర్ఎస్ఎస్, బిజెపి మూల ఎజెండాలో మరోటని గుర్తించడం ఇక్కడ చాలా ముఖ్యం.

### కొలీజియం, ధర్మాసనాల తీరు

సిజెఐ చంద్రచూడ్ హయాంలో ధర్మాసనాలకు జడ్జిల నియామకం చేసే బాధ్యత (మాస్టర్ ఆఫ్ ద రోస్టర్) నిర్వహణలోనూ, కొలీజియం వ్యవస్థ పని తీరులోనూ ఇంకా ఇతర అంశాలున్నాయి. ఈ విషయంలోనూ ఒక స్పష్టమైన పద్ధతి పాటించినట్టు స్పష్టంగా కనిపిస్తుంది. పౌరుల వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన కేసులు అంటే దీర్ఘకాలం నిర్బంధం సాగిన భీమా కోరెగావ్, ఈశాన్య ఢిల్లీ మత ఘర్షణల కేసుల వంటివి ఒక పథకం ప్రకారం నిర్దిష్ట ధర్మాసనానికే పంపినట్టు కనిపిస్తుంది. ఆ పౌర హక్కులు బెయిల్ మంజూరు వంటి విషయాల్లో మితవాద దృక్పథంతో గల న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికే వాటిని పంపించారు. ఇక కొలీజియం పని విషయానికి వస్తే హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల నియామకం నియంత్రణ ప్రభుత్వానికే వదలివేయడం ప్రధాన లక్షణంగా కనిపిస్తుంది.

అయితే ఇవన్నీగాక మరో విషయం కూడా కొట్టొచ్చినట్టు కనిపించింది. ఈ జ్ఞానవంతుడైన జడ్జి వ్యక్తిగత స్వేచ్ఛలను రాజ్యాంగ సూత్రాలను దృఢంగా సమర్థిస్తారనే భావన వుండగా ఆయన చివరకు రాజ్యాంగం, దాని విలువల పట్ల విధేయత కన్నా తన వ్యక్తిగత నమ్మకాన్నే అధికంగా చూడటమే. తన పదవీ విరమణకు ముందు ఆఖరి ఘట్టంలో చంద్రచూడ్ అయోధ్య కేసు పరిష్కారం కోసం తాను దైవాన్ని ప్రార్థించానని చెప్పడం అనేక మందిని దిగ్భ్రాంతికి గురి చేసింది. రాజ్యాంగ చట్టం ప్రకారం గాక దైవ ప్రేరణతో ఆ తీర్పు రాశానని ఒప్పుకున్న దాన్ని రాసిన వ్యక్తి చెబుతున్నాడన్న మాట. మరో సందర్భంలో జస్టిస్ చంద్రచూడ్ గుజరాత్‌లోని ద్వారక ఆలయ సందర్శన తర్వాత అక్కడ వున్న లాయర్ల బృందంతో మాట్లాడుతూ ఆ ఆలయ శిఖరంపై వున్న కాషాయ ధ్వజం న్యాయ పతాకగా వెలుగొందుతుందని ప్రవచించారు.

# వెలలేని మాగాణి మహారాష్ట్ర



మహారాష్ట్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది, అభివృద్ధి పరిచింది భారత జాతీయ కాంగ్రెస్. బొంబాయి రాష్ట్రం నుంచి విడివడి, మరాఠా ప్రజల స్వరాష్ట్రంగా మహారాష్ట్ర ఏర్పడిన నాటి (మే 1, 1960) నుంచి ఇప్పటిదాకా (64 సంవత్సరాలుగా) 20 మంది ముఖ్యమంత్రులు (వీరిలో కొందరు ఒకటి కంటే ఎక్కువ పర్యాయాలు ఆ ఉన్నత బాధ్యతలు నిర్వహించారు) మహారాష్ట్రను పరిపాలించారు. వారిలో ఐదుగురు మినహా అందరూ కాంగ్రెస్ పార్టీ నాయకులే (ఒకప్పుడు కాంగ్రెస్ చీలిక పక్షం ఐఎన్‌సి%-% సోషలిస్ట్‌కు ప్రాతినిధ్యం వహించిన శరద్ పవార్‌ను సైతం కాంగ్రెస్ ముఖ్యమంత్రిగానే నేను పరిగణిస్తున్నాను). కాంగ్రేసేతర ముఖ్యమంత్రులు మనోహర్ జోషి, నారాయన్ రాణే, దేవేంద్ర ఫడ్నవీస్, ఉద్ధావ్ ఠాక్రే, ఏక్‌నాథ్ షిండే. ఈ 64 ఏళ్లలో కాంగ్రెస్ ప్రత్యర్థి పక్షాలకు చెందిన ఈ ఐదుగురు ముఖ్యమంత్రుల మొత్తం పరిపాలనా కాలం 15 సంవత్సరాల 6 నెలల, 17 రోజులు. మిగతా సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడే మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నాడు. మహారాష్ట్ర శాసనసభకు చివరి ఎన్నికలు నవంబర్ 2019లో జరిగాయి. గత ఐదేళ్లలో ముగ్గురు ముఖ్యమంత్రులు ఆ రాష్ట్ర పరిపాలకులుగా ఉన్నారు. వారిలో ఇద్దరు - దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే- మహాయుతి కూటమిలో ఉన్నారు. ఉద్ధవ్ ఠాక్రే ఎమ్‌వీఏ కూటమిలో ఉన్నారు. భారతీయ జనతా పార్టీ అక్టోబర్ 31, 2014 నుంచి (నవంబర్ 2019, జూన్ 2022 మధ్య రెండు సంవత్సరాల 214 రోజులు మినహా) మహారాష్ట్రలో అధికారంలో ఉన్నది. ఆ మినహాయింపు కాలంలో శివసేన, కాంగ్రెస్, ఎన్‌సీపీ భాగస్వాములుగా ఉన్న ఎమ్‌వీఏ కూటమి అధికారంలో ఉన్నది. శివసేన, ఎన్‌సీపీల నుంచి ఫిరాయింపులను ప్రోత్సహించిన బీజేపీ, ఎమ్‌వీఏ కూటమి ప్రభుత్వాన్ని కూల్చివేసి తన సొంత కూటమి (మహాయుతి) ప్రభుత్వాన్ని గద్దె నెక్కించింది. నవంబర్ 20, 2024న మహారాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయి. 'వ్యక్తుల మంచితనం వారి అస్థికలతో భూస్థాపితమవుతుంది' అన్న షేక్స్పియర్ సత్య వచనం ఈ సందర్భంగా నాకు గుర్తుకు వస్తుంది. నిజమే, గతకాలం వైభవాలకోసం ఎవరూ ఓటువేయరు. మహారాష్ట్ర ఇప్పుడు ఎలా ఉన్నది, ఎక్కడ ఉన్నది, దాని భవిష్యత్తు ఏమిటి? ఆ భవితవ్యం ఎలా ఉండాలి అన్న విషయాలే ప్రస్తుత ఎన్నికలలో జయాపజయాలను నిర్ణయించే అంశాలు. ఆర్థిక వ్యవస్థకు సంబంధించినంతవరకు పారిశ్రామికీకరణలో మహారాష్ట్రను నెంబర్ 1 రాష్ట్రంగా అభివృద్ధిపరిచింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలే అనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే ఇప్పుడు ఈ అగ్రగామి రాష్ట్రం 'అభివృద్ధి'కి సంబంధించిన వివిధ ప్రమాణాల విషయంలో అధో స్థానాలకు జారిపోయింది. ఈ క్రింది గణాంకాలే అందుకు సాక్ష్యం. గత రెండు ఆర్థిక సంవత్సరాలలో వివిధ రంగాలు ఎలా ఉన్నాయో చూడండి: (నిర్దిష్ట అంశం ఎదురుగా ఉన్న అంకెలలో మొదటిది 2022-23, రెండో అంకె 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించినది) వృద్ధిరేటు 9.4 శాతం, 7.6 శాతంబీ రెవెన్యూ లోటు: రూ.1,936 కోట్లు, రూ.19,531 కోట్లుబీ ద్రవ్యలోటు: రూ.67,602 కోట్లు, రూ.1,11,956 కోట్లబీ మూలధన వ్యయం: రూ.85,657 కోట్లు, రూ.85,292 కోట్లుబీ వ్యవసాయ రంగ వృద్ధిరేటు: 4.5 శాతం, 1.9 శాతంబీ సేవల రంగ పెరుగుదల: 13 శాతం, 8.8 శాతంబీ రవాణా, వర్తకం, కమ్యూనికేషన్స్ రంగాల పెరుగుదల: 13 శాతం, 6.6 శాతంబీ నిర్మాణ రంగ వృద్ధిరేటు: 14.5 శాతం, 6.2 శాతం. సరే, నిరుద్యోగిత గురించి చెప్పేదేముంది? అది పెచ్చరిల్లుతోంది. యువజనుల నిరుద్యోగిత 10.8 శాతం కాగా మహిళా నిరుద్యోగిత 11.1 శాతంబీ మహారాష్ట్రలో ఉద్యోగిత చాల వరకు స్వయం ఉపాధే. స్వల్పసంఖ్యలో ఉన్న ప్రభుత్వోద్యోగాల భర్తీకి ప్రకటనలు వెలువడినప్పుడల్లా వేలు, లక్షల సంఖ్యలో దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. 18,300 పోలీస్ కానిస్టేబుల్ / డ్రైవర్ ఉద్యోగాలకు, 4,600 తలాతి (గ్రామీణ ఉద్యోగి) ఉద్యోగాలకు 11 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఉద్యోగాలను సృష్టించే అంతర్జాతీయ కంపెనీలను మహారాష్ట్ర ప్రభుత్వం బాగానే ఆకట్టుకుంటున్నది. తమ కార్యాలయాలు లేదా ఫ్యాక్టరీలను మహారాష్ట్రలో ఏర్పాటు చేసుకునేందుకు ఒప్పందం చేసుకున్న తరువాత, సదరు కంపెనీలు గుజరాత్‌కు తరలిపోయేలా ఢిల్లీ పాలకులు వాటికి నచ్చచెప్పుతున్నారు! టాటా-ఎయిర్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్ క్రాఫ్ట్ ఫ్యాక్టరీ, వేదాంత%-%ఫాక్స్‌కామ్ సెమి%-%కాండక్టర్ ఫ్యాక్టరీ ఉదంతాలే అందుకు ఉదాహరణలు. భారతదేశ వాణిజ్య రాజధానిగా ముంబై ప్రపంచ ప్రసిద్ధమయింది. అయితే ఇప్పుడు ఆ మహానగరానికి ఆ ప్రతిష్ఠ లేకుండా చేసేందుకు 'గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్%-%టెక్' సిటీని ప్రత్యేక చట్టాలు, అద్వితీయ సదుపాయాలతో పనికట్టుకుని అభివృద్ధి పరుస్తున్నారు. మహారాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఎంత ప్రమాదకర పరిస్థితిలో ఉన్నదో రెండు ఉదాహరణలతో వివరిస్తాను. మహారాష్ట్రలో నాలుగు భిన్న ప్రాంతాలు ఉన్నాయి. అభివృద్ధిలో వాటి మధ్య అసమానత పెరిగిపోతోంది. ముంబై, పూణే, థాణే జిల్లాలు మహా సంపద్వంతమైనవి. నదుర్‌బార్, వాషిమ్, గడ్చిరోలి, యవత్మాల్, హింగోలి, బల్దానా జిల్లాలో పేదరికం తాండవమాడుతోంది. సంపద్వంత జిల్లా నికర జిల్లా దేశీయోత్పత్తి (ఎన్‌డీడీపీ), పేద జిల్లాల ఎన్‌డీడీపీ కంటే మూడు రెట్లు ఎక్కువ. తలసరి ఎన్‌డీడీపీలో వ్యత్యాసం 2011%-%12లో రూ.97,357 నుంచి 2022%-%23లో రూ.2.4 లక్షలకు పెరిగింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమరీతిలో అభివృద్ధిపరచడంలో ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో మరి చెప్పాలా? మరో ఉదాహరణ రైతుల దుస్థితి. 2023లో మహారాష్ట్రలో 2,851 మంది రైతుల ఆత్మహత్యలు నమోదయ్యాయి. కారణమేమిటి? ఉల్లిపాయలపై కేంద్ర ప్రభుత్వ విధానాన్నే తీసుకోండి.

# కులరహిత వ్యవస్థకు తొలి అడుగు కులగణన!!

**-జస్టిస్ ఈశ్వరయ్య**

ప్రజా స్వేచ్ఛ
కులగణనపై అనేక మంది అనేక వ్యాఖ్యలు చేస్తూ తమ అసలు రూపం ప్రకటిస్తున్నారు. కులగణన చాలామందికి గొంతు దిగని పచ్చివెలక్కాయలా మారిందనిపిస్తుంది. తెలంగాణలో కులగణన, సమగ్ర కుటుంబ సర్వే ప్రశ్నాపత్రంపై కొందరు అభ్యంతరాలు చెబుతున్నారు. కనీస సదుపాయాల లభ్యత పరంగా వివిధ సముదాయాలు ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నాయో తెలియాలంటే సమగ్ర కుటుంబ సర్వే అవసరం. అసెంబ్లీ, పార్లమెంటులు కాదు, కనీసం స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్నడూ ప్రాతినిధ్యం లభించని కొన్ని సముదాయాలున్నాయి. రాజకీయ ప్రాతినిధ్యం ఏ వర్గానికి, ఏ సముదాయానికి ఎంత ఉందో తెలుసుకోకుండా రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదు. కాబట్టి రాజకీయ అనే పదం గురించిన అభ్యంతరాలు అర్థం లేనివి. కుటుంబ సర్వేలో ఆస్తుల వివరాలు ఎందుకు ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. ఇదేదో వ్యక్తిగత హక్కులకు భంగమైనట్లు వాదిస్తున్నారు. సంపాదన వివరాలు తెలియజేసి ఆదాయపన్ను చెల్లించడం పౌరుల బాధ్యత కాదా? వివిధ సముదాయాల ఆర్థిక స్థితి గతులు తెలుసుకోవడం కూడా సర్వే ముఖ్యమైన లక్ష్యం. కాబట్టి పక్కా ఇంట్లో ఉంటున్నారా? పూరిగుడిసెలో ఉంటున్నారా అనే ప్రశ్నలు అడగవలసినవే. ఆస్తులే మున్నాయి? అసలున్నాయా? ఇల్లు ఉందా లేదా? ఎక్కడ తలదాచు కుంటున్నారు? ఈ ప్రశ్నలన్నీ అవసరమైనవే. ఈ ప్రశ్నలకు జవాబుల్లోనే ఏ సముదాయం ప్రజలకు ఆదాయవనరులు అందుబాటులో లేవు, ఎవరికి విద్యావసతి అందుబాటులో లేదు వంటి వివరాలు తెలుస్తాయి. రాజ్యాంగం ప్రకారం పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం లభించాలి. అవసరమైన గణాంకాలు లేకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఎలా సాధించగలం?



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

### ఉండవలసిన ప్రశ్నలు

ఇది ప్రాచీన దేశం. వృత్తుల ఆధారంగా అనేక కులాలు ఉనికిలోకి వచ్చాయి. విభిన్న సముదాయాల స్థితిగతుల్లో చాలా తేడా కనిపిస్తుంది. అర్ధసంచార జాతులు, సంచార జాతులు, డినోటిఫైడ్ ట్రైబ్స్ అనేకం ఉన్నాయి. వారికి సంబంధించిన గణాంకాలు లేకపోతే, ప్రభుత్వం ప్రణాళికా రచన ఎలా చేయగలదు? అందువల్లనే రాహుల్ గాంధీ తన న్యాయ్ యాత్రలో ఈ విషయాన్ని కచ్చితంగా చెప్పారు. డాటా లేకపోతే వెనుకబాటును నిర్ధారించి రిజర్వేషన్లు కల్పించడం ఎలా సాధ్యం? వెనుకబడిన వర్గాలన్నీ పేదవర్గాలు కాకపోవచ్చు. వారందరికీ రిజర్వేషన్లు అవసరం లేకపోవచ్చు. ఎవరు ఏ స్థితిలో ఉన్నారో గుర్తించాలంటే డాటా కావాలి. క్లాస్ 1, క్లాస్ 2, క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగాల్లో ఏ సముదాయం ఎంత శాతం కలిగి ఉంది? రాజ్యాంగంలోని అధికరణ 16 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం అందరికీ ఉండాలి. రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వడం కాని, సామాజిక, ఆర్థిక సంక్షేమ చర్యలు చేప ట్టడం కాని ఏది చేయాలన్నా డాటా అవసరం. రాజ్యాంగంలోని అధి కరణ 17 ప్రకారం అంటరానితనం నేరం. సమాజంలో ఏదో ఒక రూపంలో అంటరానితనం ఉంది కాబట్టి ఈ సర్వేలో దానికి సంబంధించి ఒక ప్రశ్న ఉండవలసింది. విద్యాహక్కు అందరికీ ఉంది. కానీ ఎంతమందికి విద్య అందు బాటులో లేదు? అధికరణ 23 హ్యూమన్ ట్రాఫికింగ్‌ను నిషేధిస్తుంది. వెట్టిచాకిరిని నిషేధిస్తుంది. సర్వే జరగకపోతే ఎంత మంది వెట్టిచాకిరిలో ఉన్నారు? అనే వివరాలు ఎలా తెలుస్తాయి. దురదృష్టవశాత్తు ఈ ప్రశ్న కూడా ప్రస్తుత సర్వేలో లేదు. మహానగరాల రెడ్ లైట్ ఏరియాల్లో, ముంబయి, ఢిల్లీ, హైదరాబాద్ వంటి నగరాల్లో ఎంతమంది మగ్గిపోతున్నారు? వెట్టిచాకిరి, హ్యూమన్ ట్రాఫికింగ్, బాలకార్మికులు వంటి సమస్యలు పరిష్కరించాలంటే డాటా కావాలి. సంపద కొందరి చేతుల్లోనే పోగుపడరాదు. ఆర్థిక వ్యవస్థ పుంజు కోవాలంటే, సంపదకు సంబంధించిన డాటా ఉండాలి. ఎవరు ఎంత భూమి కలిగి ఉన్నారు? ఎలాంటి వ్యాపారాలు చేస్తున్నారు? ఏ కులం పరిస్థితి ఎలా ఉంది? ఎవరి బ్యాంకు ఎకౌంట్లు ఎలా ఉన్నాయి? వంటి ప్రశ్నలకు సమాధానాలు వస్తేనే ఎవరు సంపన్నులు, ఎవరు బాగా బతుకుతున్నారు? ఎవరు ఇతరుల వాటాను కబళిస్తున్నారు? వంటి ప్రశ్నలకు జవాబులు దొరుకుతాయి. అందుకే దోపిడీ శక్తులు కులగణనను వ్యతిరేకిస్తున్నాయి. వ్యతిరేకిస్తున్న వారంతా అగ్రవర్ణాలకు చెందినవారే అన్నది గమనించాలి. దురదృష్టవశాత్తు కొందరు అభివృద్ధి చెందిన వెనుకబడిన కులాలవారు, అభివృద్ధి సాధించిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారు కూడా వ్యతిరేకిస్తున్నారు. ఇది దురదృష్టకరం. ఇది రాజ్యాంగ వ్యతిరేకం, చట్ట విరుద్ధం, సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధం కూడాను.

### ఎందుకు అవసరం?

ఇందిరా సాహ్నీ కేసుతో సహా అనేక కేసుల్లో సుప్రీంకోర్టు ఈ విషయమై స్పష్టమైన నిర్దేశాలు ఇచ్చింది. 1966లో అవిభక్త ఆంధ్ర ప్రదేశ్‌లో రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించినప్పుడు కోర్టులు ఈ ప్రతిపాదనను డాటా లేనందువల్ల కొట్టేశాయి. సర్వేలు ఏవీ జరగ లేదు. మురళీధర్ కమిషన్ విషయంలోనూ ఇదే జరిగింది. మురళీధర్ కమిషన్ ఈ సర్వే నిర్వహించలేదు. డాటా లేదన్న కారణంతో కోర్టులు కమిషన్ సిఫారసులను కొట్టేశాయి. భారతదేశంలో ఇప్పుడు లభి స్తున్న రిజర్వేషన్లకు కారణం బ్రిటిషు వారి కాలంలో, 1931లో చేసిన కులగణన. దీని ఆధారంగానే మండల్ కమిషన్ రిపోర్టు ఇవ్వడం జరిగింది. మండల్ కమిషన్ రిపోర్టులో బీసీ జనాభా 52 శాతంగా నిర్ధారించింది. తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు కానీ, కేంద్ర ప్రభుత్వాలు కానీ కులగణన చేయించలేదు. కులగణన అనేది రాజ్యాంగబద్ధమైన అవసరం. అధికరణ 38 ప్రకారం ప్రభుత్వం సోషల్ ఆర్డర్‌ను కాపాడటం ద్వారా ప్రజాసంక్షేమం కోసం పనిచేయాలి. సామాజిక న్యాయం, ఆర్థిక, రాజకీయ న్యాయాలు సాధించాలి. ఇందులో రాజకీయ న్యాయాన్ని కూడా మరిచిపోరాదు. పురుషులు, మహిళలకు సమానంగా తగిన జీవనోపాధి హక్కు, భౌతిక వనరుల యాజమాన్యం, ఆర్థిక వ్యవస్థ నిర్వహణ ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణకు దారి తీయకుండా చూడటం, సమాన పనికి సమాన వేతనం గురించి ప్రభుత్వాలకు నిర్దేశాలున్నాయి.

### గణాంకాలతోనే సామాజిక న్యాయం

స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కోసం రాజ్యాంగాన్ని సవరించడం జరిగింది. అదే అధికరణ 243 డి 6. ఈ అధికరణ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించింది. 1992లో ఈ అధికరణను రాజ్యాంగంలో చేర్చారు. దీని ప్రకారం ఎస్సీలు, ఎస్టీలు పంచాయితీల్లో, చైర్‌పర్సన్ల ఎన్నికల్లో తమ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పొందే హక్కు ఉంది. అయితే వెనుకబడిన వర్గాలు రాష్ట్రప్రభుత్వాలు ఇచ్చిన రిజ ర్వేషన్లు పొందగలరు. అందువల్లనే అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో పంచా యత్ రాజ్ చట్టం 1994 తీసుకువచ్చారు. ఆ విధంగా స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. ఈ రిజర్వేషన్లు 1994 నుంచి గత ఎన్నికలకు ముందు వరకు లభిస్తూ వచ్చాయి. ఆ తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. సుప్రీంకోర్టు క్యాప్ 50 శాతం ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాత మిగిలిన స్థానాల లభ్యతను బట్టి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించారు. ఇదంతా ఎందుకు జరిగిందంటే కుల సముదాయాల డాటా అందుబాటులో లేకపోవడం వల్లనే. అందు వల్లనే కులగణన అవసరం. సమగ్ర కుటుంబసర్వేలో కానీ, కులగణనలో కానీ ఉన్న ప్రశ్నలు పాతవే. 2011లో జరిగిన సర్వేలో ఉన్న ప్రశ్నలే ఇప్పుడూ అడుగు తున్నారు. అప్పుడు ఎవ్వరు అభ్యంతరాలు చెప్పలేదు. నిజానికి, గణాంకాల చట్టం ఉంది. అధికరణ 342 ఏ (3) ప్రకారం ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉంది. శ్రీశ్రీశ్రీ రవిశంకర్ దేశంలో కులగణన జరిగితే తిరుగుబాట్లు జరుగుతాయని మాట్లాడారు. కులగణన జరగకపోతేనే అణగారిన వర్గాలు తిరగబడి అంతర్గత సంఘర్షణ మొదలవుతుంది. కులరహిత వ్యవస్థ ఏర్పడాలంటే కులగణన తప్పనిసరి అవసరం. బడుగు బలహీనవర్గాలు సామాజికంగా కాస్త పైస్థాయికి చేరుకున్న ప్పుడే కులాంతర వివాహాలు జరుగుతాయి. ఆ విధంగా కులనిర్మూ లన జరుగుతుంది. అందువల్ల అందరూ కులగణనకు సహకరించా లని కోరుతున్నాను. కులగణన సమగ్ర ప్రగతి వికాసాలకు తోడ్పడే మొదటి అడుగు. జస్టిస్ వి.ఈశ్వరయ్య వ్యాసకర్త జాతీయ బీసీ కమీషన్ మాజీ చైర్మన్

# మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి!

ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి,ఇవాళ, రేపు రెండు రోజుల పాటు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఇవాళ హైదరాబాద్? నుంచి ఉదయం 10 గంటలకు నాగ్‌పూర్ కు బయలుదేరి వెళ్లారు. అక్కడ చంద్రాపూర్? లో నేతలతో కలిసి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం వరుసగా రాజురా, డిగ్రాస్, వార్దా? నియోజకవర్గాల్లో ప్రచార సభలు, రోడ్ షోలలో పాల్గొని రాత్రికి తిరిగి నాగ్‌పూర్? చేరుకుంటారు. అక్కడే బస చేస్తారు. ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజక వర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హెూరాహెూరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్ని స్తున్నాయి.కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామ య్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొనున్నారు..





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## 117 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

-చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్, నవంబర్ 16(ప్రజా స్వేచ్ఛ
అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన చౌదర్ గూడెం, కొందుర్గ్, కేశం పెట్, ఫరూఖ్ నగర్, షాద్ నగర్ టౌన్ మరియు మండలాలకు చెందిన 117 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఎంపీడీఓ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్.

# ద్వారకా తిరుమల కిటకిట

-చిన్న వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు



ద్వారకాతిరుమల, 16 నవంబర్ ప్రజా స్వేచ్ఛ
చిన్న వెంకన్న క్షేత్రం ద్వారకా తిరుమల శనివారం ఉదయం గోవింద నామస్మరణలతో మార్మోగింది. రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు శనివారం అదేవిధంగా కార్తీక మాసం మూడో శనివారం కావడంతో రద్దీ ఏర్పడింది. ఆలయ విభాగాలు అన్ని భక్తులతో కిటకిటలాడాయి. కేశఖండనశాల క్యూ లైన్లు. అనివేటి మండపం,తూర్పు రాజగోపుర ప్రాంతం, జంట గోపురాలు, ప్రసాదం టికెట్ కౌంటర్లు, భక్తులతో నిండాయి. సాయంత్రం ఏడు గంటలకు సహస్ర దీపారాలంకరణ దేదీప్యమానముగా జరుగనున్నట్లు దేవాలయ అధికారులు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు పర్యవేక్షణ చేశారు. ఫ్ఐ నాయకులు అస్మాన్, షైబాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల కోసం వ్యాస రచన పోటీ




ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. న్యాయవాద సంఘాన్ని నిమగ్నం చేసేందుకు రూపొందించబడిన ఈ పోటీ ముఖ్యమైన అంశంగా దృష్టి సారిస్తుంది: "ప్రజస్వామ్యాన్ని కాపాడటానికి ప్రస్తుత కాలంలో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత." ఈ పోటీ తెలంగాణలోని న్యాయవాదులందరికీ తెరిచి ఉంది, నేటి సందర్భంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో భారత రాజ్యాంగం యొక్క కీలక పాత్రపై వారి దృక్కోణాలను పంచుకోవడానికి వారిని ప్రోత్సహిస్తుంది. రాజ్యాంగం మరియు దాని ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి TPCC లీగల్ సెల్ చేస్తున్న కొనసాగుతున్న ప్రయత్నాలలో ఈ చొరవ భాగం. మరిన్ని వివరాల కోసం లేదా ఎంట్రీలను సమర్పించడానికి, దయచేసి లీగల్ సెల్, TPCC ని సంప్రదించండి.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## మధ్యాహ్న భోజనానికి సరిపడ నిధులు కేటాయించాలి

ఎస్ఎఫ్ఐ రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్

షాద్ నగర్ 16, నవంబర్ ప్రజా స్వేచ్ఛ
ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనానికి సరిపడా నిధులు కేటాయించాలని పలు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# మహారాష్ట్ర ఎన్నికల సమీక్షా సమావేశంలో పాల్గొన్న మల్లు రవి





**యావత్మాల్, నవంబర్ 15(ప్రజా స్వేచ్ఛ)**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో యావత్మాల్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను చర్చించేందుకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో యావత్మాల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పాల్గొని, ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల స్థితిగతులను, పార్టీ బలోపేతానికి అవసరమైన వ్యూహాలను వివరించారు. ప్రతి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులపై సమగ్ర నివేదికను కేసి వేణుగోపాల్ గారికి అందజేశారు.

బహిరంగ సభ ఏర్పాట్ల పర్యవేక్షణ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా యావత్మాల్ పార్లమెంట్ పరిధిలో ఈ రోజు జరగనున్న బహిరంగ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ సభ ఏర్పాట్లను, ముఖ్యంగా హెలిప్యాడ్‌ను పరిశీలించేందుకు మల్లు రవి పర్యటించారు. ఈ పర్యటనలో మల్లు రవితో పాటు వనపర్తి శాసనసభ్యులు తోడి మేఘారెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల కొత్వాల్ కూడా పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారానికి వేగం ఈ సమావేశం ద్వారా ఎన్నికల ప్రచారానికి మరింత గట్టి ప్రణాళిక సిద్ధమవుతుందని, మహారాష్ట్రలో కాంగ్రెస్ విజయానికి అవసరమైన వ్యూహాలు రూపొందుతాయని నేతలు అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా కమిటీ యువత  విభాగం కమిటీ ల ఎన్నిక.

**హైదరాబాద్, నవంబర్ 16 ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ బీసీ మహాసభ విస్తృత నిర్మాణంలో భాగంగా, రంగారెడ్డి జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ ఎన్నికల నిర్వహణ చేపట్టారు. రంగారెడ్డి జిల్లా బీసీ మహాసభ అధ్యక్షులుగా క్యా సెట్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ చేతుల మీదుగా శ్రీనివాస్ కార్యవర్గ పత్రాన్ని అందుకున్నారు. ఉపాధ్యక్షులుగా కే గోపాల్, ప్రధాన కార్యదర్శిగా కొడిచర్ల యాదయ్య, కార్యదర్శిగా జమాల్పూర్ బన్సీలాల్, కోశాధికారిగా వడ్ల వెంకట చారిని ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులుగా శ్రీధర్ వర్మ, ఉపాధ్యక్షులుగా మంగ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా సంపంగి శ్రీశైలం, కార్యదర్శిగా మహేష్ గౌడ్, కోశాధికారిగా శ్రీనివాసచారిని ఎన్నుకున్నారు. ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా గంగాపురం సురేష్, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పి. లలిత, జిల్లా ప్రచార ఇన్‌ఛార్జిగా క్యాత్రమోని మల్లేష్ నియమితులయ్యారు. కార్యక్రమంలో కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కే. కృష్ణాజి, యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులు వలికే ఆంజనేయులు, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు కూతలు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన క్యా సెట్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "నన్ను విశ్వసించి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల ధన్యవాదాలు. జిల్లావ్యాప్తంగా పూర్తిస్థాయి కమిటీలు వేస్తూ బడుగు బలహీన వర్గాలకు బీసీలకు సేవ చేస్తూ, బీసీ మహాసభ అభివృద్ధికి కృషి చేస్తాను" అని తెలిపారు

## ఆటో, టాక్సి డ్రైవర్లకు బిఎన్ఎస్ మరియు మోటారు వాహనాల చట్టాలపై అవగాహన

**-షాద్ నగర్ ఏసిపి ఎన్ సిహెచ్ రంగస్వామి మరియు షాద్ నగర్ పోలీసులు**



**షాద్ నగర్ నవంబర్,16ప్రజా స్వేచ్ఛ**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కొత్త చట్టాల ప్రకారం లైసెన్సు లేకుండా, ఇన్సూరెన్స్ లేకుండా, మద్యం త్రాగి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన డ్రైవర్ తో పాటుగా వాహన యజమానికి పదేళ్ళ జైలు శిక్ష ఉంటుందనీ షాద్ నగర్ షాద్ నగర్ ఏసిపి ఎన్ సిహెచ్ రంగస్వామి తెలిపారు. శనివారం పట్టణంలోని బుగ్గరెడ్డి పంక్షన్ హాల్ ఆవరణలో ఏసిపి రంగస్వామి అధ్వర్యంలో పట్టణం లోని ప్రైవేటు టాక్సి, ఆటో డ్రైవర్లకు కొత్తగా వచ్చిన బిఎన్ ఎస్ చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు పలు అంశాలపై సూచనలు సలహాలు తెలియజేశారు. వాహనాలకు సంబందించి ఇన్సూరెన్స్ ప్రాధాన్యత, ఇన్సూరెన్స్ వలన కలిగే ప్రయోజనాలు, అదేవిధంగా థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రయోజనాల గురించి వారికి వివరించారు. కెపాసిటీకి మించి వాహనంలో అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా వ్యక్తులు తారసపడినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ విజయ్ కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంవిఐ వాసు, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాగంటి రవీంద్ర మాతృమూర్తి గౌరమ్మ కు తమ్మినేని వీరభద్రం ఘన నివాళి



**ఇబ్రహీంపట్నం , నవంబర్ 16  ప్రజా స్వేచ్ఛ**

యాచారం మండలం ధర్మన్న గూడ గ్రామానికి చెందిన సిపిఎం నాయకుడు నాగంటి రవీంద్ర ఎంబి భవన్  సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కార్యదర్శి రవీంద్ర  తల్లి గౌరమ్మ అనారోగ్యంతో మృతి చెందారు . సమాచారం అందుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గౌరమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .

## వివాహ వేడుకల్లో పాల్గొన్న చిక్కుడు  అనురాధ

**అమ్రాబాద్, నవంబర్ 16 ప్రజా స్వేచ్ఛ**



అమ్రాబాద్ మండల పరిధిలోని ఎం.కె. గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజాల వెంకటయ్య కూతురు అంజలి వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో డీసీసీ అధ్యక్షులు మరియు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి, సీబీ ఎమ్ ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## మారుతీ కంపెనీకి చెందిన నూతన డార్జిలింగ్ డిజైన్ కారును లాంచ్ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, నవంబర్ 16ప్రజా స్వేచ్ఛ**

షాద్ నగర్ శ్రీ జయ రామ మోటార్స్ షోరూం లో నూతన డార్జిలింగ్  న్యూ డిజైర్  కార్ ను లాంచ్ చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అనంతరం వారు మాట్లాడుతు సేఫ్టీ పరంగా ఈ కార్ మారుతీ లో చాలా మేలైన మోడల్ అని దింట్లో ఎయిర్బాగ్స్ ఉండి, ఇందులో ప్రయాణం చేసే వారు సురక్షితంగా ఉంటారని ఎమ్మెల్యే  తెలిపారు…ఈ కార్యక్రమంలో మేనేజర్ చంద్రబాబు, వెంకటేష్ సాయి రాం,నేతలు మాజీ ఎంపిపి శివ శంకర్ గౌడ్,నర్సింహులు,రాయి కల్ శ్రీనివాస్, కుమారస్వామి గౌడ్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన మట్ట వెంకటయ్య  గౌడ్




**వెల్దండ, నవంబర్ 16 ప్రజా స్వేచ్ఛ**

వెల్దండ మండల కేంద్రానికి చెందిన వారణాసి ముత్యాలమ్మ మృతి చెందిందని తెలుసుకున్న సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, వారణాసి రామస్వామి కుటుంబాన్ని పరామర్శించి, ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని మట్ట వెంకటయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, గుద్దటి కష్టాలు, కిష్టాలు, కొండిగాడు శీను, ఆనంద్, వారణాసి రాములు, రంగరాతి వెంకటయ్య, హనుమంతు, బొక్కల గణేష్, శ్రీశైలం, శివ  పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యం

**వెల్దండ, నవంబర్ 16ప్రజా స్వేచ్ఛ**



వెల్దండ మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో పుట్టిన తరుణ్ నాయక్, గ్రూప్-4 ఫలితాల్లో తన ప్రతిభను చాటాడు. తారు సింగ్ మరియు బద్రి దంపతుల కుమారుడు అయిన తరుణ్, చిన్నప్పటి నుండే ప్రతి విషయంలోనూ చురుగ్గా పాల్గొనేవాడు. తరుణ్ అన్న సాయి పవన్ నాయక్ పల్లె దవఖానలో డాక్టర్‌గా బైరాపూర్‌లో పనిచేస్తున్నాడు. వదిన సంధ్య హౌస్ వైఫ్‌గా, అక్క శిరీష హౌస్ వైఫ్‌గా, బావ లక్ష్మీపతి సెంట్రల్ రిజర్వ్ ఫోర్సులో ఎస్ఎస్‌బీ ఉద్యోగం చేస్తున్నాడు. తరుణ్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లాలో తెలంగాణ స్టేట్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషనల్ సెక్యూరిటీ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించినందుకు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు

**కల్వకుర్తి, నవంబర్ 16 ప్రజా స్వేచ్ఛ**



కల్వకుర్తి మండల పరిధిలోని తాండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. "అసత్యాలను అనగా పట్టి సత్యాలను వెలికి తీసే విలేకరులకు, మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయడంలో కీలక భూమిక పోషిస్తున్నారు. పత్రికకు ప్రజలు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తారు" అని కాయితి విజయ్ కుమార్ రెడ్డి వివరించారు.

# బిజినెస్

## సేవల విస్తరణ దిశగా జొమాటో.. డిస్ట్రిక్ట్ అనే కొత్త యాప్ ప్రారంభం..!




ప్రముఖ ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ జొమాటో కొత్త సేవలు ప్రారంభించింది. ఇప్పటికే క్విక్ కామర్స్ ( రంగంలో దూసుకెళ్తున్న జొమాటో .. తన సేవల విస్తరణకు సిద్ధమైంది. తాజాగా డిస్ట్రిక్ట్ అనే పేరుతో కొత్త యాప్ ప్రారంభించింది. దీంతో టికెట్ బుకింగ్, డైనింగ్ సహా పలు రకాల సేవలను యూజర్లకు అందుబాటులోకి వస్తాయి.జొమాటో తచ్చిన తాజా డిస్ట్రిక్ట్ యాప్‌లో సినిమా టికెట్ల బుకింగ్, ఈవెంట్ల టికెట్ బుకింగ్ చేసుకోవచ్చు. స్పోర్ట్స్ టికెటింగ్, లైవ్ షోలు, షాపింగ్, డైనింగ్ సేవలు కూడా ఈ యాప్‌లో జత చేసింది. గత ఆగస్టులో ప్రముఖ ఫిన్ టెక్ సంస్థ పేటీఎం నుంచి రూ.2,048 కోట్లకు టికెటింగ్ బిజినెస్‌ను కొనుగోలు చేసిన జొమాటో.. తాజాగా కొత్త సేవలకు తన వ్యాపార విస్తరణకు శ్రీకారం చుట్టింది.

## స్పోర్టీ లుక్‌తో భారత్ మార్కెట్లోకి 2024- బీఎండబ్ల్యూ ఎం340ఐ కారు..

ప్రముఖ జర్మనీ లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ భారత్ మార్కెట్లోకి స్పోర్టీ ఎడిషన్ కంపాక్ట్ సెడాన్ కారు 2024-బీఎండబ్ల్యూ ఎం340ఐ ఆవిష్కరించింది. ఈ కారు ధర రూ.74.90 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఆసక్తిగల వారి నుంచి కార్ల బుకింగ్స్ ప్రారంభం అయ్యాయి. తొలిసారి భారత్ మార్కెట్లో బీఎండబ్ల్యూ ఎం340ఐ కారును ఆవిష్కరించారు. 2022లో బీఎండబ్ల్యూ ఎం340ఐ ఫేస్‌లిఫ్ట్ ఆవిష్కరించింది. న్యూ వీల్స్, అప్ డేటెడ్ సస్పెన్షన్, ఫ్రెష్ ఇంటీరియర్ థీమ్‌తో వస్తోందీ బీఎండబ్ల్యూ ఎం340ఐ స్పోర్టీ కారు. ఆర్కిటిక్ రేస్ బ్లూ, ఫైర్ రెడ్ పెయింట్ ఆప్షన్లు, ఎం-స్పెషిఫిక్ ఓఆర్వీఎం హౌసింగ్స్, కిడ్నీ గ్రిల్లె ఫినిష్డ్ బ్లాక్ ఎక్స్‌టీరియర్ డిజైన్ తోపాటు 2024- బీఎండబ్ల్యూ ఎం340ఐ అందుబాటులో ఉంటుంది.



# ఈ నెలలో 6 శాతం తగ్గిన బంగారం



న్యూఢిల్లీ

గడిచిన పండగ సీజన్‌లో సామాన్యుడు కొనలేని స్థాయికి ఎగిసిన బంగారం ధరలు క్రమంగా దిగివస్తోన్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపొందిన తర్వాత డాలర్‌కు డిమాండ్ పెరగడంతో పాటు అంతర్జాతీయంగా యుద్ధాలకు దూరంగా ఉంటామని ట్రంప్ ప్రకటించడంతో అపరంజీ ధర తగ్గుతోంది. మరోవైపు హెచ్చు ధరల నేపథ్యంలో దేశీయంగా పసిడికి డిమాండ్ పడిపోవడం కూడా ధరల తగ్గుదలకు ఓ ప్రధాన కారణం. ఈ క్రమంలోనే దీపావళి తర్వాత బంగారం ధరల్లో దాదాపు 6 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. 2024 నవంబర్ 1న 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల పసిడి ధర రికార్డ్ స్థాయిలో రూ.80,710గా పలకగా.. క్రమంగా నవంబర్ 16 నాటికి ఈ ధర రూ.75,800కు దిగివచ్చింది. బంగారం ధరల్లో తగ్గుదల కొనుగోళ్ల డిమాండ్‌ను పెంచొచ్చని మల్హోత్రా జ్యువెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ధృవ్ మల్హోత్రా అన్నారు. ఈ నెలలో ఇప్పటి వరకు దాదాపు రూ.5000 మేర బంగారం ధర తగ్గింది. ఈ ఏడాది చివరి వరకూ బంగారం ధరల్లో తగ్గుదల కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. విధాన నిర్ణయాలు ప్రకటించే వరకు పసిడి ధరల్లో క్షీణత ఉండొచ్చని అంటున్నారు. జనవరిలో ట్రంప్ అధికారం చేపట్టనున్నారు. ఇటీవల ట్రంప్ ఎన్నిక తర్వాత డాలర్‌కు డిమాండ్ పెరుగుతోంది. మరోవైపు పెట్టుబడులన్నీ స్టాక్స్, బాండ్ల మార్కెట్ వైపు వెళ్తున్నాయి. దీంతో బంగారానికి డిమాండ్ తగ్గడంతో ఆ లోహం ధర దిగివస్తోంది.క్రిప్టో కరెన్సీలకు అమెరికా మద్దతు ఉండబోతోందన్న అంచనాలతో బిట్ కాయిన్, ఇతర క్రిప్టోలకు డిమాండ్ పెరుగుతోంది. బిట్ కాయిన్ ఆల్‌టైం గరిష్టం 90వేల డాలర్లకు చేరింది. అదే విధంగా గ్లోబల్ స్టాక్ మార్కెట్లలో రిస్కు పెరుగుతున్నప్పటికీ ఈక్విటీల్లో పెట్టుబడులకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్నారు. గత కొద్ది రోజులుగా భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి అమెరికా, చైనాలకు తరలిపోవడమే ఇందుకు నిదర్శనం. యూరప్‌తోపాటు పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతాయన్న అంచనాలు కూడా పసిడి ధరల తగ్గుదల ప్రధాన కారణం.

# రెడ్‌మీ నుంచి మరో బడ్జెట్ ఫోన్ రెడ్‌మీ ఏ4 5జీ..


## 20న మార్కెట్లో ఆవిష్కరణ..!



ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ షియోమీ అనుబంధ రెడ్‌మీ తన రెడ్‌మీ ఏ4 5జీ ఫోన్‌ను ఈ నెల 20న ఆవిష్కరించనున్నది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4ఎస్ జెన్ 2 మొబైల్ ఎస్వోసీ ప్రాసెసర్ తో వస్తున్న ఈ ఫోన్ ధర రూ.10 వేల లోపు ఉండనున్నది. గత నెలలో జరిగిన ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) ఈవెంట్‌లో రెడ్‌మీ తన రెడ్‌మీ ఏ4 5జీ ఫోన్‌ను ఆవిష్కరించింది.

తన రెడ్‌మీ ఏ4 5జీ ఫోన్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4ఎస్ జెన్ 2 మొబైల్ ప్రాసెసర్ తో పని చేస్తుంది. ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతోపాటు 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. 50-మెగా పిక్సెల్ డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు మద్దతుతో 6.88 అంగుళాల డిస్ ప్లే ఉంటుంది. ఇక సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సెల్ కెమెరా ఉంటది. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 ఓఎస్ బేస్డ్ హైపర్ ఓఎస్ స్కిన్ వర్షన్ మీద పని చేస్తుంది. సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్, యూఎస్బీ టైప్ సీ చార్జింగ్ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. శాండ్ విచ్ డిజైన్, డ్యుయల్ టోన్ గ్లాస్ ఫినిష్‌తో వస్తోంది. భారత్ మార్కెట్లో రెడ్ మీ ఏ4 5జీ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.10 వేల లోపు ధరకే లభిస్తుందని షియోమీ ధృవీకరించింది. బ్యాంకు, లాంచింగ్ ఆఫర్లతో కలిసి ఫోన్ రూ.8,499లకే లభిస్తుందని తెలుస్తోంది.

# ధోని ప్రారంభించిన సంప్రదాయాన్ని కొనసాగించిన సూర్యకుమార్



దక్షిణాఫ్రికాతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు 135 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకుంది. టీ20 ఫార్మాట్‌లో టీమిండియా సాధించిన అతిపెద్ద విజయాల్లో ఇదొకటి. టీమ్ ఇండియా ఈ విజయంలో సంజూ శాంసన్, తిలక్ వర్మ, అర్ష్‌దీప్ సింగ్ అద్భుత ప్రదర్శన చేశారు. దక్షిణాఫ్రికాతో జరిగిన 4వ టీ20 మ్యాచ్‌లో సంజూ శాంసన్, తిలక్ వర్మ, అర్ష్‌దీప్ సింగ్‌లు టీమిండియా విజయంతో మెరిశారు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఖాతా తెరవకుండానే అవుట్ అయిన తర్వాత, దక్షిణాఫ్రికాతో జరిగిన నాలుగో %u%20 మ్యాచ్‌లో సంజూ శాంసన్ బలమైన పునరాగమనం చేసి 109 పరుగులతో అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. టీ20 క్రికెట్‌లో సంజూ శాంసన్‌కి ఇది మూడో సెంచరీ. సంజూ శాంసన్ మాత్రమే కాదు, తిలక్ వర్మ కూడా 120 పరుగుల బలమైన ఇన్నింగ్స్ ఆడారు. వీరిద్దరి విధ్వంసకర బ్యాటింగ్‌తో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 1 వికెట్ నష్టానికి 283 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీంతో దక్షిణాఫ్రికా జట్టు 18.2 ఓవర్లలో 148 పరుగులకే పరిమితమై భారత్ 135 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే.. సూర్యకుమార్ యాదవ్ మహేంద్ర సింగ్ ధోని ప్రారంభించిన సంప్రదాయాన్ని కొనసాగించి జట్టులోని ఇద్దరు సరికొత్త ఆటగాళ్లకు ట్రోఫీని అందజేసాడు. మహీ తన కెప్టెన్సీలో చాలా సంవత్సరాల క్రితం ఈ ట్రెండ్‌ను ప్రారంభించాడు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా తర్వాత ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్ కూడా దీనిని ముందుకు తీసుకువెళుతున్నాడు. సౌతాఫ్రికాలో సిరీస్ గెలిచిన తర్వాత సూర్య ట్రోఫీని రమణదీప్ సింగ్, విజయ్‌కుమార్ వ్యాషాక్‌లకు అందజేశాడు. రమణదీప్‌కు సిరీస్‌లోని చివరి రెండు మ్యాచ్‌లు ఆడే అవకాశం లభించింది. అయితే విజయ్‌కుమార్ ఈ సిరీస్‌లో అరంగేట్రం చేయలేకపోయాడు. టీమిండియా విజయోత్సవ వేడుకకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ షెడ్యూల్ మార్పు



వచ్చే ఏడాది జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ షెడ్యూల్‌లో ఐసీసీ మార్పులు చేసింది. ట్రోఫీ టూర్‌ను పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో నిర్వహించడంపై భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో.. గ్లోబల్ బాడీ ఆఫ్ క్రికెట్ పీఓకేను చేర్చని సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ట్రోఫీ టూర్ ఇప్పుడు కరాచీ, రావల్పిండి, ఇస్లామాబాద్, ఖైబర్ పఖ్తుంక్వాలో జరుగనుంది. తాజాగా.. ఐసీసీ పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఐసీసీ తన 'గ్లోబల్ ట్రోఫీ టూర్'ని శనివారం ప్రకటించింది. ఇస్లామాబాద్‌లో టూర్ ప్రారంభం కానుందని ఐసీసీ పేర్కొంది.ట్రోఫీ టూర్ పాకిస్తాన్ రాజధాని నవంబర్ 16న ఇస్లామాబాద్‌లో ప్రారంభం కానుంది. నవంబర్ 17న తక్షిలా, ఖాన్‌పూర్.. నవంబర్ 18న అబోటాబాద్, నవంబర్ 19న ముర్రే, నవంబర్ 20న నథియా గలీ, నవంబర్ 22 నుండి 25న కరాచీలో ముగుస్తుంది. అంతకుముందు.. నవంబర్ 14న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) స్కర్దు, ముర్రీ, హుంజా, ముజఫరాబాద్ వంటి నగరాలలో ట్రోఫీ నిర్వహిస్తుందని ప్రకటించింది. కాగా.. భద్రతా సమస్యలపై టీమిండియా పాకిస్తాన్‌కు వెళ్లడం లేదన్న సంగతి తెలిసిందే..

ట్రోఫీ టూర్ యొక్క ముఖ్య తేదీలు: 16 నవంబర్ - ఇస్లామాబాద్, పాకిస్తాన్ 17 నవంబర్ - తక్షిలా మరియు ఖాన్పూర్, పాకిస్తాన్ 18 నవంబర్ - అబోటాబాద్, పాకిస్తాన్ 19 నవంబర్- ముర్రే, పాకిస్తాన్ 20 నవంబర్- నథియా గాలి, పాకిస్థాన్ 22 - 25 నవంబర్ - కరాచీ, పాకిస్తాన్ 26 - 28 నవంబర్ - ఆఫ్ఘనిస్తాన్ 10 - 13 డిసెంబర్ - బంగ్లాదేశ్ 15 - 22 డిసెంబర్ - దక్షిణాఫ్రికా 25 డిసెంబర్ - 5 జనవరి - ఆస్ట్రేలియా 6 - 11 జనవరి - న్యూజిలాండ్ 12 - 14 జనవరి - ఇంగ్లండ్ 15 - 26 జనవరి - భారతదేశం 27 జనవరి - ఈవెంట్ ప్రారంభం- పాకిస్తాన్

# స్పోర్ట్స్

## మూడు విభాగాల్లోనూ పేలవ ప్రదర్శనే ఓటమికి కారణం

### టీ20 సిరీస్ ఓటమి అనంతరం దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్‌క్రమ్



సొంత గడ్డపై భారత్ చేతిలో దక్షిణాఫ్రికా ఘోర పరాభవం చవిచూసింది. నాలుగు మ్యాచుల టీ20 సిరీస్‌లో 3-1 తేడాతో ఓడిపోయింది. జోహెన్నెస్‌బర్గ్ వేదికగా శు క్రవారం జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో ఓటమి అనంతరం దక్షిణాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ మాట్లాడాడు. సిరీస్ ఓటమిపై స్పందించాడు. మూడు విభాగాల్లోనూ (బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్)లో పేలవ ప్రదర్శనే కారణం అని చెప్పాడు. ఈ ఓటమి భాదించిందని అన్నాడు. ఇక నాలుగో టీ20 మ్యాచ్‌లో వైడ్‌ల రూపంలో 17 పరుగులు సమర్పించడం పై అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్ సమం చేయాలని భావించినట్లు చెప్పుకొచ్చాడు. అయితే.. అన్ని విభాగాల్లో విఫలం కావడంతో ఓడిపోయామన్నాడు. నిజాయితీగా చెప్పాలంటే భారత జట్టు అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో ఒత్తిడి తీసుకువచ్చిందన్నాడు.బంతులను నేరుగా స్టంప్స్ పైకి వేయాలన్నాడు. రెండు లేదా మూడు వైడ్లు వేస్తే ఓకే కానీ 15 ప్లస్ వైడ్స్ వేయడం సరైంది కాదన్నాడు. తమ ప్రణాళికలను మైదానంలో సమర్థవంతంగా అమలు చేయలేకపోయామని చెప్పుకొచ్చాడు. జట్టు సరైన మార్గంలో నడవాల్సి ఉందని, 2026 టీ20 ప్రపంచకప్‌లోపు సాధిస్తామనే ధీమాను వ్యక్తం చేశాడు. ఇక ఈ సిరీస్‌లో మార్కో జాన్సెన్, గెరాల్డ్ కొయెట్జీ ప్రదర్శనలు సానుకూలాంశలు అని మార్‌క్రమ్ చెప్పాడు. ఇక నాలుగో టీ20 మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 283 పరుగులు చేసింది. తిలక్ వర్మ (120 నాటౌట్‌బీ 47 బంతుల్లో 9 ఫోర్లు, 10 సిక్సర్లు), సంజూ శాంసన్ (109 నాటౌట్‌బీ 56 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్సర్లు ) మెరుపు శతకాలతో చెలరేగారు. అభిషేక్ శర్మ (36బీ 18 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లు) రాణించాడు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా 18.2 ఓవర్లలో 148 పరగులకే కుప్పకూలింది. దీంతో భారత్ 135 పరుగుల తేడాతో గెలుపొందింది.




Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492